# నాలుగు ఎద్దులు

అనగనగా నాలుగు ఎద్దులు ఒక అడవిలో కలిసి ఉండేవి. అవి ఎంతో స్నేహంగా ఉండేవి. అవి ఎప్పుడూ కూడా కలిసే మేతకు వెళ్ళేవి.

అదే అడవిలో ఒక సింహం ఉండేది. ఆ సింహం ఎప్పుడూ ఆ ఎద్దులను దూరంగా ఉండి కనిపెడుతూ ఉండేది.వాటిని చంపి తినాలని అనుకునేది.

ఆ ఎద్దులు కలిసి ఉన్నంతకాలం తాను దాడి చేస్తే ఆ ఎద్దులు నాలుగు కలిసి తనను తిరిగి దాడి చేస్తాయని ఆ సింహం సమయం కోసం చూడసాగింది.

అలా కొన్ని రోజులు గడిచాక ఆ ఎద్దుల మధ్య చిన్న గొడవ మొదలైంది. అలా గొడవ పెట్టుకున్న ఎద్దులు తమ దారిన తాము ఒంటరిగా విడిపోయాయి.

సమయం కోసం ఎదురుచూస్తున్న సింహం ఆ ఎద్దులపై దాడి చేసి ఒక్కొక్క దానిని చంపి తిన్నది.

ms badi.com

LIVEWORKSHEETS